
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


ఆదివారం 8 డిసెంబరు 2024


## ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ తో మంత్రి పొన్నం భేటీ

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ఆహ్వాన పత్రిక అందజేత



మర్కుక్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 9న సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేయనున్న సందర్భంగా ఈ కార్యక్ర మానికి హాజరుకావాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు శనివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వం తరపున కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు తప్పకుండా కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బీఆర్ఎస్ అధినేతతో కలిసి లంచ్ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ప్రొటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్, ప్రొటోకాల్ అధికారి వెంకర్రావు ఉన్నారు.

## విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా 33/11 KV విద్యుత్ ఉప కేంద్రం శంకుస్థాపన చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు




మిగతా 8లో


## సమస్యలు తెలుసుకోవడానికి అధికారులు, కలెక్టర్‌లు గ్రామాల్లో పర్యటించాలి






- ఉద్యోగులను సమన్వయం చేసుకొని వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలి.
- శ్రీరామ్ తరణికంటి, సీనియర్ ఐఏఎస్ అధికారి, డైరెక్టర్, లాల్ బహదూర్ నేషనల్ ట్రైనింగ్ అకాడమీ, మీజోరామ్.


మిగతా 4లో


## అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి


### : ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి






మిగతా 5లో


## ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం




ఇందిరమ్మ ఇళ్ల సర్వే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

- క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం




- మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు
- రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి వర్చువల్ గా ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- పారదర్శకంగా


మిగతా 5లో

# సాయుధ దళాల పతాక దినోత్సవము సందర్భంగా విరాళాల సేకరణ




సంగారెడ్డి మేజర్ న్యూస్....దేశ రక్షణ కోసం తమ జీవితాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేస్తూ తమ భార్య పిల్లలను ఇంటి దగ్గరేవుంచి దేశ సరిహద్దులలో భారత దేశ రక్షణ కొరకు, భారత ప్రజల సుఖశాంతుల కొరకు అనుక్షణం పనిచేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు ఎప్పటికి మరవలేనివని అందుకే వారి సంక్షేమానికి ప్రతి ఒక్క భారత దేశ పౌరువుడు తనవంతుగా చేయూతనందిస్తూ వారికి సంఘీభావము తెలుపుట అత్యవసరమని వల్లూరు క్రాంతి జిల్లా కలెక్టర్. 2 చంద్రశేఖర్ అదనపు కలెక్టర్ 2 మాధురి అదనపు కలెక్టర్ అడిషనల్ ఎస్పీ అశోక్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తేది: 07.12.2024 గురువారం రోజున ఉదయం 11.00 సాయుధ దళాలా పాతాక దినోత్సవమును ప్రారంబించినారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ తన వంతు విరాళామును అందజేసి సైనికులకు, మాజీ సైనికులకు, మాజీ సైనిక వితంతువులకు కృతజ్ఞతలను తెలియజేసినారు. దేశ బద్రతలో భాగంగా శత్రువుల దాడులలో అమరులై తమ ప్రాణాలను సైతం ఖాతరు చేయకుండా భారత దేశ ప్రజలకు రక్షణ కవచంలా అనునిత్యం కాపాల ఉంటున్నారని కొనియాడారు. అలాగే జిల్లా ప్రజలను ఉద్దేశించి అవగాహన కల్పిస్తూ స్వచ్ఛందముగా తమ వంతు విరాళాలను సైతం సైనిక సంక్షేమమునకు అందిచాలని మరియు జిల్లా ప్రజల నుండి సేకరించిన విరాళాలను ప్రాణ త్యాగం చేసిన కుటుంబాలకు అందచేయడం జరుగుతుందని తెలిపినారు. దేశ రక్షణ కొరకు చేసిన త్యాగాల కన్నమించిన త్యాగం మరి ఏదిలేదని కొనియాడినారు. ఈ కార్యక్రమములో రీజినల్ సైనిక సంక్షేమ శాఖ అధికారి సత్య శ్రీ (ఎఫ్ఎసి) మరియు కార్యాలయ . శివకుమార్, సయ్యద్ సయాం,నాగేశ్వరరావు ఎన్సిసి విరాళాలు




సేకరించినారు. మరియు మజిసైనికోద్యోగులు కూన వేణు మరియు లక్ష్మీనారాయణ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు, దశరథ్ తదితరులు పాల్గొని అందరిసాకారంతో ఇట్టికార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తి చేయడం జరిగింది.

# పోలీసులకు ఇచ్చే అలవెన్సుల కన్నా ట్యాక్స్ ఎక్కువ వస్తుంది




సిద్దిపేట:మేజర్ న్యూస్: పోలీసులకు ఇచ్చే అలవెన్సులు వారి నెల వేతనంతో కలిపి ఇవ్వడంతో ఆదాయం ఎక్కువగా పెరిగి ఎక్కువ ఇన్కమ్ టాక్స్ కట్టాల్సి వస్తుందని తెలంగాణ పోలీస్ ఫోరం అధ్యక్షులు శ్రీశైలం అన్నారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘ సభ్యులతో కలిసి శ్రీశైలం మాట్లాడుతూ వచ్చే శాసనమండలి ఎన్నికల్లో పోలీసులు,వారి కుటుంబ సభ్యులందరూ ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. దీనివల్ల పోలీసుల సంఖ్యా బలం ప్రభుత్వానికి తెలిసొచ్చి సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయన్నారు. పోలీసులకు వచ్చే అలవెన్సులను మించి ఇన్కమ్ టాక్స్ రూపంలో చెల్లించాల్సి వస్తుందని,దీనివల్ల పోలీస్ కుటుంబాలు ఆర్థికంగా చాల నష్టపోతున్నాయన్నారు. అలవెన్సులను నెల వారి వేతనంతో కలిపి కాకుండా వేరుగా చెల్లించినట్లయితే వారికీ లబ్ది చేకూరుతుందన్నారు. దీనిని ప్రభుత్వం మానవతా దృక్పధంతో పరిశీలించాలని కోరారు. హరీష్ రావు అరెస్ట్ వ్యవహారంలో పోలీసులు అనని దానిని అన్నట్లుగా చూపుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం నుండి కష్టనష్టాలకోర్చి సహకరించిన పోలీసులను గత ప్రభుత్వం గుర్తించలేదని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 9 వ తేదీన జరిగే.. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



గజ్వేల్ మేజర్ న్యూస్: కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత,బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ గారిని రాష్ట్ర బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఇదే అంశంపై కేసీఆర్ ను ఆహ్వానించడానికి ఎర్రవెల్లి లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ బృందాన్ని మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు వంశిధర్ రావు తదితరులు..సాదర స్వాగతం పలికారు. తన నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు లంచ్ ఆతిథ్యమిచ్చి కేసీఆర్ గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సంధర్భంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను ఇరువురు నేతలు నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారుడు హర్కర వేణుగోపాల్, డిపార్ట్మెంట్ ఆఫ్ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్రావు తదితరులున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మందికి పందొమ్మిది వేల ఐదు వందల రూపాయల జరిమానా విధించారు. సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలోని వివిధ కూడల్లతో పాటు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా పదిహేడు మంది వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్టు బ్రీత్ ఎనలైజర్ తనిఖీల్లో తేలగా శనివారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి కాంతారావు ముందు హాజరుపరిచారు. విచారణ చేసి వారికి పందొమ్మిది వేల ఐదు వందల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడప వద్దని రోడ్డు నిబంధనలు,ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ముఖ్యమంత్రి సమక్షంలో జన్మదిన వేడుకలు

### మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ ఆశీర్వదించిన ముఖ్యమంత్రి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: తూప్రాన్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు, శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జన్మదిన వేడుకల సందర్భంగా హైదరాబాదులోని ఇంటికి వెళ్లి జన్మదిన వేడుకలు ఆయన సమక్షంలో ఘనంగా వేడుకలు జరిగాయి అనంతరం తూప్రాన్ పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన జన్మదిన వేడుకలు సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి తూప్రాన్ మున్సిపాలిటీకి మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ తెలిపారు, అలాగే తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణానికి ప్రత్యేక నిధులు ఇస్తానని హామీ ఇచ్చినట్లు తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

## మల్లన్న ఆలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం



కొమురవెల్లి మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం లో శనివారం రోజున పాలకమండలి కొలువు తీరింది ఈ దేవాలయమునకు తెలంగాణ ప్రభుత్వము వారు జి.ఒ.ఆర్.టి.నెం. 463, రెవెన్యూ (ఎండోమెంట్స్ -2) డిపార్ట్మెంట్ తేదీ:03-12-2024 ద్వారా ఈ దిగువ తెలిపిన వంశపారంపర్యముకాని దర్మకర్తల మండలిని నియమించినందున కమీషనరు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశముల మేరకు సహాయ కమీషనరు దేవాదాయ ధర్మాదాయ శాఖ, మెదక్ (సంగారెడ్డి) వారి సమక్షంలో


1. చిగిరి కొమురయ్య S/O లింగుమల్లయ్య, ధర్మకర్త
2. కాయిత మోహన్రెడ్డి S/Oమల్లారెడ్డి ధర్మకర్త
3. లింగంపల్లి శ్రీనివాస్ S/Oరాజనర్సయ్య, ధర్మకర్త
4. అల్లం శ్రీనివాస్ s/o యాదగిరి, ధర్మకర్త
5. వలాద్రి అంజిరెడ్డి S/O మల్లారెడ్డి, ధర్మకర్త
6. మామిడాల లక్ష్మి భర్త నాగరాజు ధర్మకర్త
7. నేరెల్లపల్లి మచ్చేంధర్రెడS/O రాజిరెడ్డి, ధర్మకర్త
8. కొప్పురపు జయప్రకాశ్రడ్డి S/O శ్రీనివాస్డి, ధర్మకర్త
9. మహదేవుని మల్లిఖార్జున్ S/O నాగమల్లయ్య, ఎక్అఫీషియోమెంబర్

ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారము చేయడం జరిగింది ఇట్టి ప్రమాణస్వీకారము నందు శ్రీ ఎ.చంద్రశేఖర్ సహాయ కమీషనరు మెదక్ సంగారెడ్డి, దేవాలయ కార్యనిర్వహణాధికారి బాలాజీ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తొలి ఏడాదిలోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అపూర్వ విజయాలు సాధించిన ప్రజా ప్రభుత్వం

## - 6 గ్యారంటీలో అమలు చేసి మరింత చేరువైన ప్రజా ప్రభుత్వం- చెప్పిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### : దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వేంకట స్వామి గౌడ్




దుబ్బాక అర్ సి. సూర్య మేజర్ న్యూస్: తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రులకు ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి  ఏనుముల రేవంత్ రెడ్డి మంత్రులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక శుభాభినందనలు తెలుపుతున్నామని తెలియజేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాదితో అపూర్వ విజయాలను సాధించిందని తెలియజేశారు. 25 లక్షల మంది రైతులకు 21000 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. నిరుద్యోగుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాదిలోనే 55143 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి దేశంలోని ఒక సంవత్సరంలో అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రంగా చరిత్ర సృష్టించి నిరుద్యోగుల ఆశయాలు నెరవేర్చిందని తెలియజేశారు. రాష్ట్రంలో పది లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నది తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తూ ఐదు లక్షల ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల కు పెంచిందని అలాగే సీఎంఆర్ఎఫ్ ఫండ్ ద్వారా తొలి ఏడాది 839 కోట్లు ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రజా ప్రభుత్వం దక్కుతుందని తెలిపారు. అలాగే ప్రతి పేద కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను ఇస్తుందని తెలియజేశారు. రాష్ట్రంలోని మహిళలందరూ యాడాదికాలంగా బస్సులో ఉచిత ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 39వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలు గురుకుల పాఠశాలను మోడల్ స్కూల్ లకు ఉచిత విద్యుత్తును అందిస్తున్న ఘనత ఈ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేశారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమ విద్య, వైద్య అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు మేలు చేసే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ  ఉంటే ఒకవైపు బిఆర్ఎస్ బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ మీరు ఒకసారి ఆలోచన చేయండి గతంలో రాష్ట్రంలో 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ మిగులు రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల రూపాయల అప్పుల పాలు చేసి తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా ఏర్పడుతుందని బూటకపు మాటలు మాట్లాడిందని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా తెలంగాణపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఈ ప్రభుత్వం పైన చేస్తున్న విమర్శలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్పి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మరింత ప్రయోజనం పొందాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అక్బర్ పేట భూంపల్లి తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్ ఖాజీపూర్ తాజా మాజీ సర్పంచ్ పెరిక మధు మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్ సిద్దిపేట జిల్లా మీడియా కమ్యూనికేషన్ కో కన్వీనర్ షేర్ పల్లి తరుణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ నరేష్ బాల్తే వెంకటేశం కూతురి చందు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి ఏనగంటి చంద్రం కడవెరుగు నగేష్, గుర్రాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి



### అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన..
### : సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి..

దుబ్బాక అర్ సి. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాకను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయాలకతీతంగా పోరాటాలు నిర్వహిస్తున్నారని దుబ్బాక లో ఏర్పాటు చేసిన సీపీఎం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరై అనంతరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడుతున్న సీపీఎం పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి. దుబ్బాక ప్రజల అవసరాల నిమిత్తం రెవిన్యూ డివిజన్ గా వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని ప్రజలకు సౌకర్యాలు మెరుగు కావాలన్నా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు తప్పనిసరి అవసరంగా ఉన్నదని తెలిపారు. ప్రజలు పోరాటాలు నిర్వహిస్తున్న సందర్భాలలో  ఎన్నికల సందర్భంగా గెలిచిన బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ పై దుబ్బాక ను రెవెన్యూ డివిజన్ గా చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దుబ్బాకను రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తామని ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందని  సంవత్సరం గడుస్తున్నా దుబ్బాక రెవెన్యూ డివిజన్ పై కనీసం ఎక్కడ కూడా మాట్లాడుతున్న సందర్భం లేదని విమర్శించారు. శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం అసెంబ్లీలో మాట్లాడాలని డిమాండ్ చేశారు. బిజెపి నుండి గెలిచిన ఎంపీ రఘునందన్ రావు దుబ్బాక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కొరకు కట్టుబడి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చే విధంగా లేఖలు రాయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని విమర్శించారు. ఇచ్చిన హామీ ప్రకారం దుబ్బాకను వెంటనే ప్రజల ఆకాంక్ష మేరకు రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దుబ్బాక ప్రాంతం సుమారు వివిధ మండలాలు కలుపుకుంటే 2 లక్షల వరకు జనాభా ఉన్నదని ఈ జనాభా రిత్యా దుబ్బాక ప్రాంతం రెవిన్యూ డివిజన్ కోసం ప్రభుత్వం తప్పకుండా ఏర్పాటుకు దిశగా పనిచేయాలని ఈ రెవెన్యూ డివిజన్ సాధన కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని రెవెన్యూ డివిజన్ సాధించేవరకు సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలిపారు ఈ పోరాటంలో రాజకీయాల కతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు కుల సంఘాలు  కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె గోపాలస్వామి జి. భాస్కర్ దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన  దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ అక్బర్ పేట భూంపల్లి మండల కార్యదర్శి ఎల్లయ్య పార్టీ నాయకులు ఎండి సాదీక్ ఎం డి సాజీద్ కనకయ్య  లక్ష్మీనారాయణ ,శ్రీనివాస్ మల్లికార్జున్ మెరుగు రాజు ఎల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మండల యువత కాంగ్రెస్ అధ్యక్షులు చందు (ప్రసాద్).



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి  : మెదక్ జిల్లా కొల్చారం మండలం నూతన అధ్యక్షుడుగా చందు (ప్రసాద్) ఎన్నికయ్యారు ఈ పోటీలో మండలం కాంగ్రెస్ యువత ఆధ్వర్యంలో ఓటింగ్ నిర్వహించగా మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుని కంటే 25 ఓట్ల మెజార్టీ తో నూతన కాంగ్రెస్ మండల యువత అధ్యక్షుడిగా చందు (ప్రసాద్) 25 ఓట్ల మెజార్టీతో ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాకు అన్ని విధాలుగా సపోర్ట్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి. మరియు మండల అధ్యక్షులు నాగుల గారు మల్లేష్ గౌడ్ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ కు మండల జనరల్ సెక్రటరీ గంగసాని మహేశ్వర్ రెడ్డి కి మరియు విలేజ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లకు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు పార్టీకి అన్ని విధాల తన శక్తి మీద పార్టీకి అందుబాటులో ఉంటానని నాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని తెలియజేశారు.

# ఎంపీ మదవనేని రఘునందన్ ఆదేశాల మేరకు

### బాధిత కుటుంబనికి సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అంద జేసిన బి జె పి నాయకులు



దుబ్బాక అర్ సి. సూర్య మేజర్ న్యూస్: మెదక్ పార్లమెంటు సభ్యులు. మాధవనేని రఘునందన్ రావు  ఆదేశాల మేరకు దుబ్బాక మున్సిపాలిటీ దుంపలపల్లి 4 వ వార్డులో ఉప్పునూతల దినేష్ కు  సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బిజెపి సీనియర్ నాయకులు తొగుట రవీందర్ బూత్ అధ్యక్షులు తంగళ్ళపల్లి నాగరాజు నాయకులు త్రినేష్ నగేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

### దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక అర్ సి. సూర్య మేజర్ న్యూస్:నిమ్మల కన్వెన్షన్ కండ్లకోయ మేడ్చల్ లో అక్బర్ పేట-భూంపల్లి మండలం సబ్ ఇన్స్పెక్టర్ హరీష్ గౌడ్. తమ్ముడు సాయి కుమార్ గౌడ్ మహాలక్ష్మి ప్రసన్న ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. వారితో పాటు డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్  కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బుల బాలా గౌడ్ బాల్తే వెంకటేశం పద్మా రెడ్డి పాతూరి భూపాల్ రెడ్డి షేర్ పల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

### - పాల్గొన్న సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ మరియు మండలానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సదాశివపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 25 చెక్కుల విలువ 7 లక్షల 17 వేల 5 వందల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ అందచేయటంలో కృషి చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, కౌన్సిలర్లు మోబిన్, ఇంద్రమోహన్ గౌడ్, సాతాని శ్రీశైలం, కోడూరు అంజన్న, 19వ వార్డు ఇంచార్జ్ బరాడి శివ, తాజా మాజీ ఎంపిటిసిలు అల్లం లలిత, అహ్మద్, తాజా మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, సత్యం, సలావుద్దీన్,  రాములు పార్టీ నాయకులు పట్టణ మండల, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు

**● జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి ● చీలపల్లిలో మొబైల్యాప్ను వర్చువల్గా ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ**




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శనివారం పెద్దశంకరంపేట మండలం చీలపల్లి గ్రామంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ ఇందిరమ్మ ఇళ్ల మొబైల్యాప్ సర్వేని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అవినీతికి చోటులేకుండా లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు జరిగేలా అందరూ కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మంత్రితో మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతం బాగా వెనుకబడిందని నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇళ్లకు అదనంగా కేటాయించాలని కోరగా ఇళ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేస్తే మరిన్ని ఇండ్లు మంజూరు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా దని అన్నారు. అనంతరం ప్రజలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్యాప్ సర్వేని గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్వహిస్తారని ఇంటికి

## సమస్యలు తెలుసుకోవడానికి అధికారులు, కలెక్టర్‌లు గ్రామాల్లో పర్యటించాలి

**● ఉద్యోగులను సమన్వయం చేసుకొని వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలి.**

**● శ్రీరామ్ తరణికంటి, సీనియర్ ఐఏఎస్ అధికారి, డైరెక్టర్, లాల్ బహదూర్ నేషనల్ ట్రైనింగ్ అకాడమీ, మీజోరామ్.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... అధికారులు , కలెక్టర్లు గ్రామాలను విస్తృతంగా పర్యటిస్తే గ్రామాల్లో సమస్యలు అధికారులకు తెలుస్తాయని వాటికి చాలా వరకు పై పరిష్కరించవచ్చు అని లాల్ బహదూర్ నేషనల్ ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్, సీనియర్ ఐఏఎస్ అధికారి, శ్రీరామ్ తరణికంటి అన్నారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న ఐఏఎస్ అధికారుల శిక్షణను పరిశీలించడానికి తెలంగాణలో పర్యటిస్తున్న ఆయన శనివారం సంగారెడ్డిలో



శిక్షణలో ఉన్న ఐఏఎస్ శిక్షణ అధికారి మనోజ్ శిక్షణను పరిశీలించడానికి సంగారెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆయనకు స్వాగతం పలికారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని గురించి కలెక్టర్ వివరించారు. జిల్లాలో పలు అంశాల గురించి ఆయన ట్రైని కలెక్టర్ మనోజ్ కు బోధించారు. జిల్లాలో సమస్యలు తెలుసుకోవడానికి అధికారులు కలెక్టర్లు గ్రామాల్లో తరచు పర్యటించాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలను గురించి



ఆరా తీశారు శానిటేషన్, పార్కింగ్, పబ్లిసిటీ, పట్టణ లలో ప్రధాన కూడళ్ళ వద్ద చెత్త వేసే స్థలాలు తగ్గించడానికి తీసుకున్న చర్యలను గురించి, మురికి వ్యర్థాలు చెరువులకు చేరకుండా తీసుకున్న జాగ్రత్తలు పై జిల్లా కలెక్టర్ కు,ట్రైని కలెక్టర్ కు, అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. మున్సిపల్ కార్మికులను ప్రోత్సహించే విధానం విధి నిర్వహణలో ఉద్యోగులతో ఎలా మసులుకోవాలి, వారితో సమన్వయంతో పనిచేసి వారికి అర్థమయ్యే విధంగా వివరించడం ద్వారా సత్ఫలితం పొందవచ్చు అన్నారు.జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత



మద్దూరు/మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలోని ముస్త్యాల హైస్కూల్లో 1987 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ప్రతినెల నిత్యవసర వస్తువులు అందజేసేందుకు ముందుకు వచ్చి తమ ఔదర్యాన్ని చాటుకున్నారు. మద్దూరు మండలంలోని సలాకపూర్ గ్రామానికి చెందిన స్నేహితుడు నరసింహ చారి తన తల్లితోపాటు బంధువుల తల్లిని తనతో పాటు ఉంచుకొని సేవ చేస్తున్నాడు. ఈ క్రమంలో నరసింహ చారి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నట్లు తోటి స్నేహితులు గుర్తించి అతన్ని ఆదుకునేందుకు చిన్ననాటి స్నేహితులు ముందుకు వచ్చారు. శనివారం చిన్ననాటి స్నేహితుని కుటుంబాన్ని సందర్శించి తనకోట మానికే నిత్యవసర సరుకులు అందజేశారు. ప్రతి నెల స్నేహితుని కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేయడంతో పాటు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, వీర మల్లయ్య, శ్రీను, చంద్రశేఖర్ రెడ్డి, సత్యం, నరసింహులు, నరహరి, పున్నం చందర్, ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలి



చిన్నకోడూరు, మేజర్ న్యూస్: అంగన్వాడి కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని వైద్యురాలు స్నేహ, అంగన్వాడి టీచర్ శారద తెలిపారు. శనివారం మండల పరిధి గంగాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. పిల్లల వ్యక్తిగత శుభ్రత గురించి పోషకుల సమావేశం నిర్వహించారు. పౌష్టికాహారం గురించి అవగాహన కల్పిస్తూ..ప్రీ స్కూల్ పిల్లలకు కొత్త కరికులం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతం అవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి కేజీబీవీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను, వంట గదిలోని కూరగాయలు, ఆకుకూరలు, వంట సరుకులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, వండే పదార్థాలలో సరుకుల పరిమాణాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రతిరోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం, సమయానుగుణంగా రుచికరమైన భోజనం అందించాలని, ఎక్కువ కాలం వరకు నిల్వ చేయకుండా, నాసిరకం లేకుండా సరిచూసుకోవాలని, వంట గది, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే బోధనా నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వారి ప్రతిభా సామర్థ్యాలను పరీక్షించి, విద్యకు ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తోందని, తదనుగుణంగా విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని, పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని తెలిపారు. ఈ పర్యవేక్షణలో తాసిల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## పేట మండలంలో పలు పాఠశాలలను తనిఖీ

**జిల్లా విద్యాధికారి రాధా కిషన్..**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాపేట ఉత్తలూరు.. పెద్ద శంకరంపేటలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం ను శనివారం మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజన అమలుతీరును పరిశీలించారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు ప్రిన్సిపాల్ కు సూచించారు.. ఆయన వెంట మండల విద్యాధికారి వెంకటేశం.. కేజీబీవీ ప్రిన్సిపల్ విజయ.. ఎం ఐ ఎస్ సి సంపత్ రెడ్డి.. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## సురభి హాస్పిటల్ ఉచిత కంటి పరీక్ష శిబిరం విజయవంతం



చిన్నకోడూరు, మేజర్ న్యూస్: సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని విఠలాపూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా సురభీ హాస్పిటల్ పీఆర్ఓ పరుశరాములు మాట్లాడుతూ...గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందని, గ్రామంలో సుమారు 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఆపరేషన్ అవసరం ఉన్నవారిని హాస్పిటల్ కు రెఫర్ చేసి ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచితంగా అందిస్తున్నటువంటి కంటి శిబిరం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నవీన్,ఎంపీటీసీ సాగర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి రాకేష్,సత్యనారాయణ రెడ్డి, చంద్రారెడ్డి, సురభి హాస్పిటల్ మేనేజ్మెంట్ వెంకటేశ్వరరావు, మర్కెటింగ్ ఇంచార్జీ రాజు, వినయ్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం

● మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు ● రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి వర్చువల్ గా ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ● పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ● క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ● మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ అన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు చేశామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి మొ-బైల్ యాప్.వర్చువల్ గా ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పారదర్శకత జవాబుదారితనం తో ఇండ్ల నిర్మిస్తామన్నారు.పేదవాని కలలు నిజం చేసేందుకే ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తు%శీ%దన్నారు.నారాయణఖేడ్ నియోజకవర్గం లోని శంకరంపేట ఏ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై శనివారం అన్ని మండలాలలో



ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు.ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన కలెక్టర్, ఇదివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో చోటుచేసుకున్న పరిణామాల గురించి ఈ సందర్భంగా ఉటంకించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, తహసిల్దార్ గ్రేసీబాయి, ఎంఈఓ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి



నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సంక్షేమమే తమ లక్షణం అని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు మున్సిపాలిటీ వివిధ వార్డులలో వివిధ ప్రాంతాలలో టియుఐఎఫ్డిసి ద్వారా 20 కోట్ల రూపాయి నిధులతో నారాయణఖేడ్ పట్టణంలోని వివిధ వార్డులలో సీసీ రోడ్లకు మరియు సీసీ మురికి కాలువల నిర్మాణ పనులకు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే



మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపెడతాం గత పాలకుల నిర్లక్ష్యం వలన నారాయణఖేడ్ పట్టణాన్ని పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేదు మా ప్రభుత్వంలో నారాయణఖేడ్ పట్టణాన్ని అభివృద్ధి చేసి ప్రతి కాలనీలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలను నిర్మిస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అలాగే నారాయణఖేడ్ పట్టణంలో తాగునీటి కోసం 23 కోట్ల రూపాయలతో మంజూరు చేసి ప్రతి ఒక్క వార్డుకి నీరు అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు అనంతరం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో



వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్లు వివేకానంద, రాజేష్, మాజిద్, నర్సింలు, హన్మ%శీ%డ్లు,సద్దాం, రామకృష్ణ,అభిషేక్ షెట్కర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తహేర్ వినోద్ పాటిల్ మాజీ ఎంపిటిసిలు పండరి రెడ్డి, ముంతాజ్ సెట్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దా రెడ్డి శంకర ముదిరాజ్ మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి కట్టకింద సంజీవ రెడ్డి,సత్యం సెట్,షారుఖాన్ మొహమ్మద్ గౌస్ చిస్తి, సుబుర్, ఫాయాజ్, నియోజకవర్గ రైతు సాధన సమితి అధ్యక్షులు జ్ఞానేశ్వర్ నందు సెట్ నాగేష్ విఠల్ సాయిలు జైపాల్,గోపాల్ రెడ్డి,సంజీవ రెడ్డి నుమన్ లక్ష్మయ్య ఖాన్ సాబ్,నర్వ రాజు రాజేష్, నాగేష్, మారుతి,రాములు,రమేష్, రావు,దత్తు, నావ్ సిఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**చిలపల్లి లో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన భోజనం అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఛీలపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో పాటు కలసి మధ్యాహ్న భోజనం చేశారు.. మధ్యాహ్న భోజనం ఎలా పెడుతున్నారని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం పెద్ద శంకరం పెట్టలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించి సరుకులను పరిశీలించారు.. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఫ్లోరింగ్ మరుగుదొడ్ల సమస్య ఉందని సోలార్ ప్లాంట్ చెడిపోయిందని.. పలు సమస్యలు ఉన్నాయని కేజీవీబీ ప్రిన్సిపాల్ విజయ కలెక్టర్ కు విన్నవించుకున్నారు... ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా.. కేజీబీవీ ప్రిన్సిపల్ విజయ.. నాయకులు మధు నారా గౌడ్ ఆర్యన్ సంతోష్ కుమార్. రాజన్ గౌడ్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎంపీ



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలో వివిధ ప్రాంతాలలో సిసి రోడ్లకు మరియు మురికి కాలువల నిర్మాణ పనులకు టి యు ఐ ఎఫ్ డి సి ద్వారా 20 కోట్ల రూపాయల నిధులతో నారాయణఖేడ్ పట్టణంలోని 15వ వార్డులో(నెహ్రూనగర్ కాలనిలో) నూతన సీసీ రోడ్లకు మరియు సీసీ మురికి కాలువల నిర్మాణ పనులకు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు వివేకానంద, రాజేష్, మాజిద్, నర్సింలు, హన్మ%శీ%డ్లు,సద్దాం, రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు తహేర్ మాజీ ఎంపిటిసి లు పండరి రెడ్డి, ముంతాజ్ సెట్, సత్యనారాయణ సెట్, మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి,కట్టకింద సంజీవ రెడ్డి, షారుఖాన్, సుబుర్, ఫాయాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రేబర్తిలో సీఎం కప్ క్రీడల పోటీలు



మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ క్రీడల పోటీలు పంచాయతీ కార్యదర్శి మాధవ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎంఈఓ వరదరాజులు హాజరై క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వరదరాజులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ క్రీడల్లో భాగంగా పెంబర్తి గ్రామంలో వాలీబాల్ కో కో కబడ్డీ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెడ్మాస్టర్ చంద్రబాను, పి ఈ టి ఇంతియాజ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డు ప్రజలకు చెత్తబుట్టలను పంపిణీ చేసిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు ప్రజలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన చేతుల మీదుగా మన తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా ఈరోజు సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు ప్రజలకు తడి చెత్తను మరియు పొడి చెత్తను సేకరించుటకు గాను ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వార్డు ప్రజలకు ప్రతి ఇంటికి రెండు డబ్బాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇండ్లలోని తడి మరియు పొడి చెత్తను వేరు చేసి ఈ రెండు డబ్బాలలో వేయాలని, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ ఇంటి వద్దకు వచ్చినప్పుడు ఈ రెండు డబ్బాలను ఇచ్చినట్లయితే వారు కూడా వేరుగా తీసుకెళ్లడానికి వీలుంటుందని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శివ, నరేష్ మరియు వార్డు ప్రజలు సంగమేశ్వర్, ఫయాజ్, మాణిక్యం, సురేష్, శ్రీనివాస్, షకీల్, తాలెల్మా రాము, పరమదాసు, వెంకటేశం, సోమ శంకర్, మహిళలు సునిత, మల్లమ్మ, లక్ష్మి, సులోచన, అహల్య, తస్లీమ్, ఆర్.పి శారద, ఓ.బి అనిత, సోమ తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆదిత్య ఆధ్వర్యంలో మీడియా సమావేశం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బీజేవైఎం మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆదిత్య ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయినా నవోదయ పాఠశాల సంగారెడ్డికి మంజూరైన సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్యరావు హాజరై మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు చెందిన కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్రప్రభుత్వం నవోదయ విద్యాలలులను తీసుకవచ్చిందని అందులో మన జిల్లాకు కేటాయించడం చాలా ఆనందంగా వుంది అని అందుకే వారికి ప్రత్యేక ధన్యవదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు గారకుర్తి ప్రశాంత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఉక్కిస భరత్ యాదవ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కాశీనాథ్, శ్రీకృష్ణ, మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, రోహిత్, బీజేవైఎం నాయకులు నితీష్, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

### దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి




దుబ్బాక సూర్య. మేజర్ న్యూస్:రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ కు ఇటీవలె ఎన్నికలు నిర్వహించారు. బుధవారం ఎన్నికల ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ దుబ్బాక అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేముద్దీన్ దుబ్బాక అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్ దాసరి ప్రఫుల్ జనరల్ సెక్రెటరీ బొల్ల ప్రశాంత్ దుబ్బాక నియోజకవర్గ%శీ% లోని వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను ఉపాధ్యక్షులను శాలువా బొకేలతో సన్మానించి అభినందించారు. నూతన కమిటీ యువజనులు నిత్యం ప్రజల్లో ఉంటూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాల్లో దుబ్బాక నియోజకవర్గం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీలో ఉన్నప్పుడే ? హడావిడి

**- ప్రతిపక్షంలోకి వెళ్లాక అంతా నిశ్శబ్దమా**

**- కొండాపూర్ రాజకీయ నాయకుల ముఖచిత్రం**

కొండాపూర్ మేజర్ న్యూస్:- ఏ పార్టీలో చూసిన ఏమున్నది గర్వకారణం ఆర్థిక బలం ,హంగబలం, ఉన్న వాళ్లే ప్రధాన పార్టీలలో పవర్ పాలిటిక్స్ నడిపిస్తున్నారు ,పార్టీ అధికారం కోల్పోగానే ఆ పార్టీలో పదవులు అనుభవించిన నాయకులు మళ్లీ ఏ పార్టీ అధికారంలోకి రాగానే ఆ పార్టీలో చేరిపోతున్నారు, పల్లీలు వలసి తిన్నంత సేపు పట్టడం లేదు పార్టీలు మారడం అంటే ఆర్థిక బలం సామాజిక వర్గం ఉంటే చాలు ఎవరు అధికారంలో ఉంటే వాళ్ల దగ్గరికి వెళ్లడం రాజకీయ నాయకులకు కామన్ అయిపోయింది, గత సంవత్సరం క్రితం బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థలు 10 సంవత్సరాలు ఒకే రిజర్వేషన్ ఉంటాయని అప్పటి ప్రభుత్వం చట్టం చేసింది తాజా మాజీ ప్రజాప్రతిలందరూ మళ్లీ ఎవరి స్థానాలు వాళ్లకే వస్తాయని ఆశతో ప్రజలకు పండుగలకు తమ సొంత నిధులతో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు ఎమ్మెల్యే ఎలక్షన్లకు ముందుగా మండలంలో అన్ని గ్రామాలకు వినాయక మండపాల వద్దకు వెళ్లి మరి ఆర్థిక సాయం చేశారు అప్పుడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు పోటీపడి మరి సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు ప్రభుత్వ మార్పుతో ఒక్కసారిగా అందరూ నిశ్శబ్దమైపోయారు అధికార కాంగ్రెస్ పార్టీ బీసీ గణన నిర్వహించినప్పటి నుండి ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్లు వస్తుందో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి లతో సహా ఎవరికి అవకాశాలు వస్తా యో అని అంతా సైలెంట్ అయిపోయారు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరికి వారే యమునా తీరే అనే విధంగా వ్యవహరిస్తున్నారు రాబోయే స్థానిక సంస్థల జెడ్ పి టి సి అభ్యర్థిని ముందుగానే ప్రకటించడంతో పార్టీలోని సీనియర్ నాయకులు అసంతృప్తికి లోనవుతున్నారు పార్టీలోకి వచ్చిన కొత్తవారికి ప్రాధాన్యతనిస్తున్నారని తాము జెండాలు మోసి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన ఎలాంటి పదవులు రావడంలేదని లోలోపల కుమిలిపోతున్నారు, 10 సంవత్సరాలు అధికారం అనుభవించి ప్రతిపక్షంలోకి వెళ్లి సంవత్సరం గడప ముందే బి ఆర్ ఎస్ నాయకులు పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా పాల్గొనడం లేదు ఉద్యమ కాలం నుండి పార్టీ కోసం పని చేసిన తమను కాదని అధిష్టానం తమ సామాజిక వర్గానికి చెందిన వారికి పార్టీ పదవులు కార్యక్రమాలు అప్ప చెబుతుందని అధికారంలో ఉన్నప్పుడు వాళ్లదే ఇప్పుడు వాళ్ళదే చలామణి అవుతుందని టిఆర్ఎస్ నాయకులు అంతా సైలెంట్ అయిపోయారు కొంతమంది నాయకులు అధికారాన్ని అనుభవించి పార్టీ మారిపోయారు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీ నుంచి వచ్చిన నాయకులకే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యతను ఇస్తారని తాము ఓన్లీ పార్టీ కోసమే పనిచేసే వారిమైపోయామని ఎంత సేవ చేసినా తమకు గుర్తింపు లేదని అసంతృప్తికి లోనవుతున్నారు. బిజెపి పార్టీ నాయకులు పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమా లు కూడా నిర్వహించలేకపోతున్నారు బిజెపి సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న పార్టీ అని గత కొన్ని సంవత్సరాల నుండి పార్టీకి కట్టుబడి పని చేసిన వారు ఉన్నప్పటికీ ఇతర పార్టీల నుండి వచ్చిన వారికే ప్రాధాన్యత దక్కడం వల్ల సీనియర్ లందరూ పార్టీకి అంటి ముట్టినట్టుగా ఉన్నారు. నియోజకవర్గానికి చెందిన ఒక ముఖ్య నాయకుడు గత ఐదు సంవత్సరాల క్రితం పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా నిలబడి ఎన్నికల తర్వాత అధికార పార్టీ బి ఆర్ ఎస్ లోకి వెళ్లిపోయి మళ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయానికి టికెట్ కోసం బిజెపిలో చేరి టికెట్టు రాకపోవడంతో మళ్లీ టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిపోయి ఎమ్మెల్యే ఎన్నికల తర్వాత మళ్లీ బిజెపిలో చేరారు పార్లమెంటు ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ కు దీటుగా బిజెపికి మండలములో మంచి ఓట్లు వచ్చాయి ప్రధాన పార్టీల నాయకులు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఏ విధంగా వస్తాయని వాటిక అనుగుణంగానే పనిచేయాలని ఉద్దేశంతో నాయకులంతా సైలెంట్ అయిపోయారు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీ మెజార్టీ సీట్లు సాధిస్తుందో ఎన్నిక వరకు వేచి చూడాల్సిందే

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



మర్కుక్ మేజర్ న్యూస్: మండలంలోని పాములపర్తి గ్రామంలో గత వారం రోజుల క్రితం పెద్ద బోయిని పోచయ్య ఆక్సిడెంట్ కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు పెద్ద బోయిని ఎల్లం నారని మదరి చెక్కలి నర్సింలు మహేష్ వున్నారు

## సమగ్ర కుటుంబ సర్వే,6,843 కుటుంబల ఆన్లైన్ డేటా పూర్తి

### కుకునూర్ పల్లి తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి



కుకునూర్ పల్లి, మేజర్ న్యూస్: సమగ్ర కుటుంబ సర్వే భాగంగా కుకునూరుపల్లి మండలం యొక్క 6,843 కుటుంబ సభ్యుల వివరాలు ఆన్లైన్ డేటా పూర్తయిందని తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి శనివారం తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెంటర్లు నిర్వహించి ఆన్లైన్ డేటా 15 రోజుల్లో ఆన్లైన్ డేటా క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్ డేటాను పూర్తి చేసిన కంప్యూటర్ ఎనిమినేటర్లు విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపిన తాహసిల్దార్.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన

### రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




దుబ్బాక అర్ సి. సూర్య మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని అక్బరుపేట-భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన పలువురిని ఎస్ సి ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యపరామర్శించారు.వేరువేరుగా బైకు పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురైన ఉడిది రాజు శిర్ర పర్షరాములుని మంగలి సాయిలు అనారోగ్యంతో ఉన్న నిల ప్రవీణ్ చైర్మన్ వెంకటయ్య వారి బాగోగులు తెలుసుకొన్నారు.మెరుగైన చికిత్స తీసుకోవాలి అని ఏదైనా అవసరం ఉంటే తనని సంప్రదించండి అని వారికి భరోసాకల్పించారు.వెంకటయ్య వెంట మాజీ ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్ గ్రామశాఖ అధ్యక్షులు అయితం శ్రీనివాస్ మద్దికుంటా మహేష్ సన్నిత్ సాయి జగన్ పలువురు ఉన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి కృషి

## - విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య




కోహెడ మేజర్ న్యూస్ :ప్రజా ప్రభుత్వంలోనె సంక్షేమ పథకాలు అమలయ్యాయని పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి సంబరాలను నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి లక్ష్మి గార్డెన్ వరకు మండల నాయకులతో కలిసి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనె మండలానికి కోటి రూపాయల పైబడి నిధులు వచ్చాయన్నారు. అలాగే 120 కళ్యాణలక్ష్మి చెక్లు, 259 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, రెండు వాటర్ ట్యాంక్లు, రెండు చెక్ డ్యామ్లు మంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. సింగరాయ ప్రాజెక్ట్ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుంటున్నారని, బస్వాపూర్, తంగళ్ళపల్లి, కూరెళ్ళ గ్రామాల నుండి సింగరాయ జాతరకు రోడ్డు మార్గాలను ఏర్పాటు చెసేందుకు చొరవ తీసుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారలతో ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తున్నారన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్రం మరింత అభివృద్ది చెందనందుని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోయిని నిర్మల జయరాజ్, మాజీ సర్పంచ్లు గౌరిట్యాల లక్ష్మణ్, శెట్టి సుధాకర్, మండల కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్, సీనియర్ నాయకులు బస్వరాజు శంకర్, కర్ర రవీందర్, చింతకింది శంకర్, పాము శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముంజ శివసాయి, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గాదాసు రాజేందర్, చేపూరి శ్రీశైలం, మౌటం విజయ, పులి రాజు, పల్లం యాదయ్య, సుంకరి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కనులపండువగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

### భక్తులతో కిటకిటలాడిన అయ్యప్ప ఆలయం

చేర్యాల మేజర్ న్యూస్ : సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా లోకకల్యాణం కోసం చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.. శ్రీ వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి శకుంతల ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని కనుల పండుగ నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ అమ్మవార్లకి మాంగళ్యధారణ చేసి.. ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా కల్యాణం జరిపితే సకల శుభాలు సిద్ధించడంతో పాటు సంతాన ప్రాప్తి కలుగుతుందని అర్చకులు వివరించారు. సాయంత్రం స్వామికి



పట్టాభిషేకం నిర్వహించి నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులతో ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించారు. అంతకుముందు స్వామివార్ల మూలవిరాట్లకు ప్రత్యేక పూజలు, ఆలయ ఆవరణలో పలు హెూమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్ద ప్రసాదాలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున స్వీకరించారు..ఈ కళ్యాణోత్సవంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు కంటి వైద్య పరీక్షలు

చేర్యాల మేజర్ న్యూస్: ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈరోజు చేర్యాల మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు కంటి వైద్య పరీక్షలు చేయించడం జరిగింది.అదేవిధంగా మంచి మందులు కూడా ఇవ్వడం జరిగింది. అందరికీ భోజనాలు పెట్టించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ చైర్పర్సన్ అంకు గారి స్వరూప రాణి, ఐదో వార్డ్ కౌన్సిలర్ నరేందర్ గారు మరియు నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డ్ ఆఫీసర్లు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.




## తలకు మించిన భారంతో పంచాయతీ కార్యదర్శుల తీవ్ర ఇబ్బందులు

### - అరకొర వసతులతో గ్రామపంచాయతీలు - గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలు




మద్దూర్/మేజర్ న్యూస్ : తలకు మించిన బారాలతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మద్దూరు మండల పరిషత్ కార్యాలయం పరిధిలోని కొండాపూర్ దుబ్బ తండా హనుమతండ రెడ్యా నాయక్ తండ తోర్నాల కమలాయపల్లి గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు లేకపోవడంతో మండల అధికారులు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో తలకు మించిన పని భారం పెరగడంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన పనులలో భాగంగా ఒక్క పంచాయతీ కార్యదర్శి కి అధికారులు రెండు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి అధికారుల ఒత్తిడికి లోన్ అవుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈవారం రోజులలో పలు గ్రామ పంచాయతీల కార్యదర్శిలకు మండల అధికారుల ఆదేశానుసారం మీటింగులకు హాజరుకావాలని చెప్పడంతో మండల పరిషత్ కార్యాలయానికి వస్తున్న క్రమంలో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు బైక్ ప్రమాదాలకు గురయ్యారు. బైక్ ప్రమాదానికి గురైన ఓ పంచాయతీ కార్యదర్శి లీవ్ లో ఉండి నడవలేని పరిస్థితిలో ఉన్న ఓ మండల పరిషత్ అధికారి తప్పనిసరిగా గ్రామపంచాయతీకి వచ్చి ప్రజా పాలనకు సంబంధించిన పూర్తి రిపోర్ట్ ఇవ్వాలని తీవ్ర ఇబ్బందులకు గురిచేసినట్లు సమాచారం. ప్రజా ప్రతినిధులు లేక స్పెషల్ ఆఫీసర్ల పాలనలో తలకు మించిన బారాలతో పనులు చేస్తూ ఉన్నతా అధికారుల ఆదేశాలను అనుసరించాలని సంకల్పంతో పంచాయతీ కార్యదర్శులు పనులు చేస్తున్నారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు అప్పులు తీసుకువచ్చి గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజా పాలన వివిధ శాఖలకు చెందిన అదనపు బాధ్యతలు అప్పగించడంతో పంచాయతీ కార్యదర్శులు తలకు మించిన భారతంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శులతో మండలంలో పలు గ్రామాలు కాలం వెలదీస్తున్నాయి. నిత్యం ప్రజా సమస్యలతో కొట్టుమిట్టాడే గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలబడ్డాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రతి గ్రామానికి పంచాయతీ కార్యదర్శులు నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూ- ర్తయిన సందర్భంగా మండల కేంద్రమైన రేగోడు తోపాటు మండలంలోని దోసపల్లి తదితర గ్రామాల్లో శనివారం కళాజాత బృందాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి వివరించారు. మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను వచ్చే సంక్రాంతి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లా గౌడ్, లతీఫ్, శేఖర్ కళాజాత బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత అని రంగాల్లో ముందుండాలి

### చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల:క్రీడలతో మానసిక ఉల్లాసం ఆరోగ్యంగా జీవించవచ్చని చేర్యాల మండల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య అన్నారు. శనివారం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన ఎంఈఓ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం క్రీడలతో మానసిక ఉల్లాసంగా ఆరోగ్యవంతంగా జీవించవచ్చని అన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, యువత అన్ని రంగాల్లో ముందుండాలని, సిగరెట్లు, గంజాయి అలవాటు పడి యువత మత్తులో మునిగి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి చూపడం వల్ల ఆరోగ్యంగా, సంతోషంగా జీవించగలుగుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, గ్రామపంచాయతీ సిబ్బంది, యువతీ యు- వకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న ఇంద్ర పార్క్ వద్ద చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలి

### జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి



మద్దూరు/ మేజర్ న్యూస్: ఈనెల 12న ఇంద్ర పార్క్ వద్ద గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉ పాధ్యక్షులు ఆలేటి యాదగిరి పిలుపునిచ్చారు. మద్దూరు మండల కేంద్రంలో శనివారం గొర్రెల మేకల పెంపకం దార్ల సంగం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల నగదు బదిలీ పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. రెండో విడత గొర్రెల కోసం రాష్ట్రంలో వేలాది మంది పెంపకం దారులు 43750 డిడి తీసి రెండున్నర సంవత్సరాలు నడుస్తున్నప్పటికీ గొర్రెలు ఇవ్వకుండా డీడీలు వాపస్ ఇస్తున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవాలకు సరైన వ్యాక్సిన్లు ఇవ్వకపోవడం వల్ల జీవాలు మృత్యువాత పడుతున్నాయి అన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన పెంపకం దార్లకు ఎక్స్రేషియా చెల్లించాలని 50 సంవత్సరాలు నిండిన పెంపకం దారులు అందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ డిసెంబర్ 12న ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ధర్నాకు వేలాదిమంది గొల్ల కురుమలు తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో అల్ల మల్లయ్య, మల్లయ్య ఐలయ్య నంగి కొమురయ్య బీరయ్య సుర్ణ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా 33/11 KV విద్యుత్ ఉప కేంద్రం శంకుస్థాపన చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు**

+నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనుర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల లో భాగంగా 33/11 %ఖఎ% విద్యుత్ ఉప కేంద్రం శనివారం శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు




డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ 33/11 %ఎజ% విద్యుత్ ఉప కేంద్రం మీ గ్రామానికి రావడంతో మీ గ్రామానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఉంటుంది అన్నారు గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నారాయణఖేడ్ నియోజకవర్గం ఎంతగానో వెనకపడేలా చేశారు అన్నారు,మాజీ బిఆర్ఎస్ నాయకులు వారి స్వంత లాభం తప్ప ప్రజల బాగోగులు వారు పట్టించుకోలేదు అని వారు అన్నారు, గత ప్రభుత్వం చేసిన అప్పు వలన మిత్తినే 45 వెయిల కోట్ల రూపాయల మీత్తినీ చెల్లిచం అని అన్నారు, గతంలో మాజీ మంత్రి ఉప ఎన్నికలలో ఎన్నో హామీలను ఇస్తాం



అని ప్రజల ను మోసం చేశారు,కావున వాళ్ళు చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ మనం మరియు కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకొని ముందుకు వెళ్ళాలి అని అన్నారు కావున రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని దానికి కార్యకర్తలు,నాయకులు సిద్ధంగా ఉండలని అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట ప్రజా పాలన ప్రజా విజయోత్సవల నారాయణఖేడ్ నియోజకవర్గం ఇన్చార్జి మరియు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్ మరియు న్యాయవాది సంగన్నా బ్రహ్మానందరెడ్డి, రాజు గుండె రావు పాటిల్ మాజీ సర్పంచ్, మండల పార్టీ అధ్యక్షుడు తహేర్,వినోద్ పాటిల్, మాజీ ఎంపిటిసి లు పండరి రెడ్డి,ముంతాజ్ సెట్, పందరినాథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దా రెడ్డి, మనుర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకాశ్ రావు పాటిల్,అశోక్ పాటిల్,విజయ్ కుమార్,చందర్ రావు,వెంకట్ రెడ్డి,సుబురు సెట్,గోవింద్ రావు,బాబురావు,గౌస్ చిస్తీ,వెంకట్ నాయక్,శ్రీకాంత్ రావు, దావీద్ , శీను అనిల్, సుధాకర్,గణేష్,రాజు,రమేష్, నిఖిల్ రావు,కాశినథ్, శేకర్,చోటు పాటిల్,మరియు తిమ్మాపూర్ గ్రామ ప్రజలు మరియు విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు


# ఈ నెల 10న హైదరా బాద్ లోజరిగే చేనేత పడుగు పేకల ఆత్మీయ కలయిక ను జయప్రదం చేయండి

## రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్..




దుబ్బాక అర్ సి. సూర్య మేజర్ న్యూస్: చేనేత కార్మికుల స్థితిగతుల పైన గత సెప్టెంబర్ 22నుండి రాష్ట్ర వ్యాపితంగా అధ్యయనం చేస్తూ శనివారం దుబ్బాక పట్టణంలోని చేనేత సహకార సంఘం తోపాటు ఈ ప్రాంతంలో పనిచేస్తున్న చేనేత కార్మికుల సమస్యల పైన తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధ్యయనం చేశారు.అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ దుబ్బాక ప్రాంతంలో దేశానికి ప్రపంచానికి చరిత్రగా నిలిచిన చేనేత వస్త్ర ఉత్పత్తి చేనేత కార్మికులు ఉన్నారని తెలిపారు. చేనేత కార్మికులు కడు దీనమైన స్థితిలో కుటుంబాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చేనేత కార్మికులు వారు నేసే బట్టకు మీటర్ కు 35 రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రోజుకు చేనేత కార్మికుడికి 200 రూపాయలు మాత్రమే వస్తున్నాయని నెలకు సుమారు 5000 రూపాయల వేతనం కూడా రావట్లేదని దీనివలన ఆ కుటుంబం ఎలా జీవిస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దారం కండేలు తున్న మహిళలకు కనీసం రోజుకు 60 నుండి 80 రూపాయలు కూడా వచ్చే పరిస్థితి లేదని ఈ విధంగా చేనేత కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు అప్పుల పాలై వలసలు వేలుతూ ఆత్మహత్యలు చేసుకునే దీనస్థితికి ప్రభుత్వాలు నెట్టేస్తున్నాయని విమర్శించారు. ఈరోజు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకి 26వేల రూపాయలు అందే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఉత్పత్తి అవుతున్న బట్టలు మరింత నాణ్యత కలిగినటువంటి బట్టలను ఉత్పత్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇక్కడ ఉన్నటువంటి సొసైటీ ఇన్ చార్జీగా ఉన్న ఏడి ప్రవీణ్ ఆ దిశగా పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బట్టల కొనుగోలుపై జిఎస్టి స్లాబులు విధించి 18 శాతం, 28 శాతం జీఎస్టీ లు విధించడం వల్ల బట్టల కొనుగోలు శాతం తగ్గి చేనేత వస్త్ర ఉత్పత్తి సహకార సంఘాలపై పెను ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ విధానాన్ని వెంటనే రద్దుచేసి చేనేత సహకార సంఘాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ మాట్లాడుతూ భారతదేశ చేనేతకు శతాబ్దాలుగా మహోన్నతమైన చరిత్ర ఉన్నదని పుట్టిన ప్రతి మనిషికి తినడానికి తిండి కట్టడానికి బట్ట ఉండడానికి ఇల్లు కనీస అవసరాలు వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పించి చేనేత వృత్తి మనిషికి జీవనాధారం అయిందని తెలిపారు.మానవ పరిణామ క్రమంలో చేనేత కార్మికులు ఆవిర్భవించారని మానవుడు తన విశిష్టతను చాటుకునే విధంగా వన్నెతెచ్చాడని వస్త్రధాతగా ఘనతకి ఎక్కాడని తెలిపారు. విదేశీ వస్త్ర బహిష్కరణ స్వదేశీ వస్త్ర నినాదం భారత స్వాతంత్ర ఉద్యమానికి ఊపిరి పోసిందని మన దేశానికి వ్యవసాయం చేనేత రెండు కళ్ళు అని మహాత్మా గాంధీ నొక్కి వక్కానించారని గుర్తుచేశారు.అప్పటి జాతీయ జెండాలో చేనేత ఛరఖా (రాట్నం) స్వాతంత్ర పోరాటానికి భారతీయులకు ఆయుధంలా ఉపయోగపడిందన్నారు.నాటి నుండి నేటి వరకు చేనేత కార్మికులు తమ కళా నైపుణ్యంతో వస్త్రాలపై ఎన్నో కళలను ఆవిష్కరించి ప్రపంచాన్ని అబ్బురపరిచి చేనేత గొప్పతనాన్ని నలుదిక్కుల చాటి భారతదేశ కీర్తి కిరీటంలో తనకంటూ స్థానం సంపాదించిన మన చేనేత మన కార్మికులు ఇంతటి మహోన్నత చరిత్ర కలిగిన చేనేత పరిశ్రమ చేనేత కార్మికుల జీవితాలు నేడు కడు దయనీయంగా మారాడానికి ఈ పాలకుల లోపభూయిష్ట విధానాలే కారణమని విమర్శించారు.అంధకార బంధమై చేనేత వృత్తి సంక్షోభంలో కూరుకుపోయి కార్మికులకు ఉపాధి కరువై ఆకలి చావులు ఆత్మహత్యలు వలసలకు చేనేత కార్మికులు గురైన విషయం మనం ఎవ్వరము మర్చిపోలేమన్నారు.ఈ విపత్కర పరిణామాల నుండి తమకు తాము రక్షించుకునేందుకు చేనేత కార్మికులందరు కుల మత ప్రాంత రాజకీయ అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా విశాల ప్రాతిపదికపై సంఘటిత ఉద్యమాలతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.చేనేత పరిశ్రమ కార్మికుల ఉపాధి సంక్షేమం అభివృద్ధి బోర్డుని ఏర్పాటుచేయాలని సంక్షేమ బోర్డుకు 1000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని ప్రతి చేనేత కార్మికుడికి 5 లక్షల రూపాయల పెట్టుబడి సహాయం అందించాలని త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని తిరిగి కొనసాగించాలని నూలు రంగులు సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఇల్లు లేని చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్ పథకాన్ని పునరుద్ధరించి ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని చేనేత రుణాలు మాఫీ చేసి చేనేత సహకార సంఘాలలో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కోద్వారా కొనుగోలు చేసి నిధులను వెంటనే విడుదల చేయాలని చేనేత సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం- రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడానికి రాష్ట్రవ్యాప్తంగా గత 15 రోజులుగా నిర్వహించిన అధ్యయనం ద్వారా వచ్చిన సమస్యలను డిసెంబర్ 10న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చేనేత బడుగు పేకల ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశంలో దుబ్బాక ప్రాంతంలోని చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళి సహాయ కార్యదర్శి నరహరి సిఐటియు జిల్లా కోశాధికారి జి భాస్కర్ చేనేత కార్మికులు సామలేటి రాజేందర్ మల్లేశం రాజేశం ఎల్లప్ప సుజాత లొంక రాజమౌళి జనార్ధన్ బిక్షపతి ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దిన పత్రిక ప్రచురించిన కథనానికి స్పందన ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ గుంతలపై మరమ్మతులు






కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: సూర్య పత్రిక ప్రచురించిన కుకునూరుపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ రోడ్డు లో ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ గుంతలపై,స్పందించిన ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డ్రైనేజీ మరమ్మతులు చేపట్టిన కాంట్రాక్టర్ తూ.మహేందర్ నిర్మాణ పనులు చేపట్టి పూర్తిగా చేయడం జరిగిందని ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు.గ్రామ ప్రజలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కిష్టాపూర్ గ్రామ బిజెపి నూతన బూత్ కమిటీ నియామకం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో శనివారం బిజెపి నూతన కమిటీ నియామకం మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, కిష్టాపూర్ గ్రామ 1 బూత్ అధ్యక్షులుగా సాధుల దుర్గాప్రసాద్, సెక్రటరీ గా మల్కే శ్రీశైలం, లాబర్తి ప్రముఖ్ గా పెద్ది రమేష్,వాట్సప్ ప్రముఖ్ గా అక్కెం ప్రవీణ్ యాదవ్ , కిష్టాపూర్ గ్రామ 2 వ బూత్ కమిటీ అధ్యక్షులు గా ఎంబరి శేఖర్ యాదవ్,సెక్రటరీగా వడ్ల సంతోష్,లబర్తి ప్రముఖ్ గా నాగులగారి దుర్గగౌడ్,వాట్సప్ ప్రముఖ గా సదుల సయిరాజు ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని,సీనియర్ నాయకులు ఎంచర్ల శేఖర్ యాదవ్,వడ్ల చంద్రశేఖర్, మల్కె మల్లేశం మాజి సర్పంచ్,పసుల నారాయణ ఐ పిసిఎస్ మాజి చైర్మన్, సాధుల ఉషయ్యా,గౌకని మల్లేశం,అక్కేం శ్రీశైలం, కర్ర ఆంజనేయులు , సాదుల నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆసరా సీఎం రిలీఫ్ ఫండ్

## టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్రోళ్ల రవి



కొండాపూర్ మేజర్ న్యూస్ :- నిరుపేదలకు వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా ఆదుకుంటుందని టిఆర్ఎస్ జిల్లా నాయకులు రవి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామం తోగర్ పల్లి కి చెందిన పాపిరెడ్డికి పదిహేను వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగిందన్నారు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో ఎంతోమంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి. మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య .సొసైటీ డైరెక్టర్ శివరాజ్. సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి. జంగం స్వామి .గజ్జల మల్రెడ్డి ప్రభు గౌడ్ పాల్గొన్నారు